# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

## విశాఖపట్నం కేంద్రం

## జాతీయ వార్తలు

తేదీ: 08-12-2025 సమయం : రాత్రి 8గం. 30ని.లు

## ముఖ్యాంశాలు

❖ వందేమాతరం మంత్రం దేశానికి ప్రేరణ ఇచ్చి, స్వాతంత్ర్య ఉద్యమానికి శక్తినిచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

❖ విమానయాన భద్రతకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పౌర విమానయాన శాఖా మంత్రి కె. రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు.

❖ ప్రభుత్వ విధానాల ద్వారా అమలవుతున్న సామాజిక న్యాయం, ప్రాథమిక స్ఫూర్తి నేడు క్షేత్రస్థాయిలో స్పష్టంగా సాకారం అవుతోందని కేంద్ర సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ అన్నారు.

❖ 'ఆరోగ్య భద్రత - జాతీయ భద్రతా సెస్ బిల్లు - 2025'ను పార్లమెంటు ఈ రోజు ఆమోదించింది.

= = = = = = = = = = = = = = = = = = =

వందేమాతరం మంత్రం దేశానికి ప్రేరణను ఇచ్చి, స్వాతంత్ర్య ఉద్యమానికి శక్తినిచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. జాతీయ గేయం వందేమాతరం 150వ వార్షికోత్సవంపై లోక్‌సభ ఈ రోజు చర్చను చేపట్టింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చర్చను ప్రారంభిస్తూ… పవిత్రమైన వందేమాతరంను స్మరించుకోవడం సభలోని సభ్యులు, దేశ ప్రజలకు ఒక గొప్ప గౌరవమని, ఈ గేయం దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చిపెట్టిందని వివరించారు. స్వాతంత్ర్య సమరయోధుల కలలను సాధించడానికి ప్రజలను నడిపించే శక్తి వందేమాతరం అని ప్రధానమంత్రి తెలియజేస్తూ…

(వాయిస్ 30 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = =

ప్రధాన మంత్రి ఉజ్వల పథకం కింద దేశవ్యాప్తంగా లబ్ధిదారులకు దాదాపు 10 కోట్ల 33 లక్షల ఉచిత ఎల్‌పిజి కనెక్షన్లు ఇచ్చామని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి వెల్లడించారు.

రాజ్యసభలో ఈరోజు ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇస్తూ… పేద కుటుంబాల మహిళలకు డిపాజిట్ లేని ఎల్‌పిజి కనెక్షన్‌ను అందించడానికి ఈ పథకాన్ని 2016లో ప్రారంభించినట్లు తెలిపారు.

= = = = = = = = = = = = = = = = = = =

భారతదేశంలో చెరకు ఉత్పత్తి 2014 నుండి ఇప్పటికీ 44 శాతం పెరిగిందని కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. న్యూఢిల్లీలో ఈ రోజు జరిగిన వ్యవసాయ వ్యాపార సదస్సు- 2025లో ఆయన మాట్లాడుతూ… మార్కెట్ ఇంటర్‌వెన్షన్ పథకం కింద రైతులు తమ ఉత్పత్తులకు న్యాయమైన ధరను పొందేలా ప్రభుత్వం నిబంధనను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఉద్యానవన పంటలకు సంబంధించిన ధర ఒక నిర్దిష్ట పరిమితి కంటే తక్కువగా ఉంటే, నిర్ణయించిన  ధర, అమ్మకపు ధరకు మధ్య వ్యత్యాసాన్ని నేరుగా రైతు ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందని అన్నారు.

= = = = = = = = = = = = = = = = = = =

విమానయాన భద్రతకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పౌర విమానయాన శాఖా మంత్రి కె. రామ్మోహన్ నాయుడు అన్నారు. రాజ్యసభలో ఈ రోజు విమాన విధుల సమయ పరిమితులు, మార్గదర్శకాల అమలుకు సంబంధించిన అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ… విమాన భద్రతలో రాజీ పడబోమని స్పష్టం చేశారు. విమానాల రద్దుకు దారితీసిన పరిస్థితిపై ప్రభుత్వం విచారణ జరుపుతోందని, ఈ విషయంలో కఠినమైన చర్యలు తీసుకుంటామని రామ్మోహన్ నాయుడు తెలియజేస్తూ…

(వాయిస్ 28 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = =

దూరదర్శన్‌లో ప్రసారమయ్యే "సుప్రభాతం" కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రశంసించారు. ఈ కార్యక్రమం ఉదయాన్నే ఉత్తేజకరమైన అనుభూతిని ఇస్తుందని పేర్కొన్నారు. యోగా నుండి భారతీయ జీవనశైలి వరకు వివిధ అంశాలను ఇది ప్రతిబింబిస్తుందని ప్రధాని అన్నారు. భారతీయ సంప్రదాయాలు, విలువలతో కూడిన ఈ కార్యక్రమం జ్ఞానం, ప్రేరణ, సానుకూలతల అద్భుతమైన సంగమం అని అభిప్రాయపడ్డారు. భారతీయ సంస్కృతి, వారసత్వం గురించి కొత్త చైతన్యాన్ని కలిగించే కార్యక్రమంలో "సంస్కృత సుభాషిత" ప్రత్యేక విభాగం గురించి ప్రధానమంత్రి ప్రస్తావించారు.

విరామం

= = = = = = = = = = = = = = = = = = =

‘ఆరోగ్య భద్రత జాతీయ భద్రతా సెస్ బిల్లు- 2025’ను పార్లమెంటు ఈ రోజు ఆమోదించింది. రాజ్యసభ ఈ చట్టాన్ని ఆమోదించి, చర్చ తర్వాత లోక్‌సభకు తిరిగి పంపింది. పాన్ మసాలా వంటి వస్తువుల ఉత్పత్తి, కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసే ఇతర వస్తువులపై సెస్ విధించాలని బిల్లు ప్రతిపాదించింది. ఈ సెస్ ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రజారోగ్యం, జాతీయ భద్రత కోసం ఉపయోగిస్తారు. ఎగువ సభలో బిల్లుపై జరిగిన చర్చలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ… పౌరుల ఆరోగ్యం, దేశ సైనిక సంసిద్ధతను బలోపేతం చేయడానికి ఈ సెస్ అవసరమైన వ్యవస్థను కలిగి ఉంటుందని అన్నారు. ఈ ఆదాయాన్ని రాష్ట్రాలతో పంచుకుంటామని నిర్మలా సీతారామన్ పేర్కొంటూ…

(వాయిస్ 32 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = =

నాగాలాండ్  లోని కోహిమాలో రాష్ట్ర స్థాయి వాటర్‌షెడ్ మహోత్సవ్ -2025 ను కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచార శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్ ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాటర్‌షెడ్ అభివృద్ధి కేవలం నీటి నిర్వహణ మాత్రమే కాదని - గ్రామీణ భారతదేశ  పర్యావరణ మూలాలను పునః నిర్మించడమని అన్నారు.

= = = = = = = = = = = = = = = = = = =

గత పదకొండు సంవత్సరాలలో ప్రభుత్వ విధానాల ద్వారా అమలవుతున్న సామాజిక న్యాయం, ప్రాథమిక స్ఫూర్తి నేడు క్షేత్రస్థాయిలో స్పష్టంగా సాకారం అవుతోందని కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ అన్నారు. ఢిల్లీలో మంత్రి పాత్రికేయుల సమావేశంలో ఈ రోజు మాట్లాడుతూ... ముద్రా పథకం పౌరుల ఆర్థిక సామర్థ్యాన్ని పెంచిందని, దేశంలో 25 కోట్ల మంది దారిద్ర్యరేఖ నుండి బయటపడ్డారని తెలిపారు. దేశ వ్యాప్తంగా ప్రతి ఇంటికి విద్యుత్, మరుగుదొడ్ల సౌకర్యాలు అందిస్తున్నామని అర్జున్ రామ్ మేఘ్వాల్ తెలియజేస్తూ...

(వాయిస్ 30 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = =

అస్సాం, మేఘాలయ, హిమాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, ఒడిశాలోని పలు  ప్రాంతాలలో ఈ నెల 11వ తేదీ వరకు దట్టమైన పొగమంచు అలుముకునే పరిస్థితులు ఉంటాయని భారత వాతావరణ  విభాగం (IMD) అంచనా వేసింది. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఒడిశా, విదర్భలోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు చలిగాలులు వీస్తాయని.. అండమాన్, నికోబార్ దీవులు, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ లలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని ఐఎండీ పేర్కొంది.

= = = = = = = = = = = = = = = = = = =

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈరోజు భారీ నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 85 వేల 712 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమై.. చివరికి 610 పాయింట్లు నష్టపోయి 85 వేల 102 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 225 పాయింట్ల నష్టంతో 25 వేల 960 వద్ద ముగిసింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 90 రూపాయల 09 పైసలుగా ఉంది. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 63 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 4 వేల 208 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

= = = = = = = = = = = = = = = = = = =

శీతాకాల పరిస్థితుల దృష్ట్యా 428 కిలోమీటర్ల పొడవైన లేహ్-మనాలి జాతీయ రహదారి (NH-03)పై ఈరోజు నుండి అన్ని రకాల వాహనాల రాకపోకలను నిరవధికంగా  నిలిపివేస్తున్నట్లు లడఖ్ పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రహదారికి వెళ్లే దారిలో ఉన్న నాలుగు మార్గాల నుండి మంచును తొలగించి, వచ్చే ఏడాది నాటికి రాకపోకలు పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు. అంతవరకు ఈ మార్గంలో ప్రయాణాలను మానుకోవాలని ప్రజలకు సూచించారు.

= = = = = = = = = = = = = = = = = = =
= = = = = = = = = = = = = = = = = = =